విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, అక్టోబర్ 2024

హంద్రీ నీవా, హెచ్ఎల్సీ కాలువల ఆధునీకరణకు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం నవంబర్లో ప్రవేశపెట్టే బడ్జెట్లో హంద్రీ-నీవా కాలువ ఆధునీకరణకు 2వేలు కోట్లు హెచ్ఎల్సి కాలువల ఆధునీకరణకు 500 కోట్లు రూపాయలు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. మంగళ వారం కర్నూలు జిల్లా పందికోన నుంచి ఉరవకొండ వరకు హంద్రీనీవా కాలువను వారు పరిశీలించారు. అనంతరం ఉరవకొండలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్తో కలిసి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విలేకరులతో మాట్లా డుతూ అత్యంత వెనుకబడిన రాయల సీమ ప్రాంతానికి తాగునీరు, సాగునీటిని అందించేందుకు ఇంజనీర్ శివరామ కృష్ణయ్య డిజైన్ చేసిన హంద్రీనీవా కాలువ నిర్మాణానికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రణాళికలు సిద్ధం చేశారని, 1995 సంవత్సరంలో హంద్రీనీవా పనులకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉరవకొండలో శంకుస్థాపన చేశారన్నారు. హంద్రీనీవా, హెచ్ఎల్సి కాలువలు ఆధునీ కరణ చెయ్యకపోవడం వల్ల తుంగభద్ర డ్యాం, కృష్ణానది నుంచి వందల టీఎంసీల నీరు సముద్రంలోకి వృధాగా పోతుందని తెలిపారు. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో రైతులను ఆదుకోవడానికి నీటిని సద్విని యోగం చేసి పొలాలకు అందించడం లో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని తెలిపారు. కావలసినంత నీరు ఉన్నప్పటికీ ఆలూరు, గుంతకల్ బ్రాంచ్ కెనాల్కు నీరు అందక రైతులు ఇబ్బందులకి గురవుతున్నారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్ఎల్సి, హంద్రీనీవా కాలువల ఆధునీకరణకు నిధులు కేటాయించి నిర్ణీత గడువు విధించి పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీనియర్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గతంలో హెచ్ఎల్సి ఆధునికరణ కోసం పాదయాత్ర చేశారన్నారు. గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గంలోని చెరువులకు రాగులపాడు లిఫ్ట్ నుంచి నీటిని అందించేందుకు 2017లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.42 కోట్ల విడుదలకు హామీ ఇచ్చారని, వాటిని ప్రస్తుతం విడుదల చేసి చెరువులకు నీటిని అందించాలన్నారు. ఆధునీకరణ డిస్ట్రిబ్యూటరీ పనులకు సంబంధించిన పనులకు సంబంధించి మ్యాపులను రాష్ట్ర కార్యదర్శికి ఇంజనీర్లు అందజేశారు. జిల్లా రైతు సంఘం కార్యదర్శి కాటమయ్య, బండి రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున, పార్టీ నాయకులు సుల్తాన్, చెన్నా రాయుడు, నారాయణమ్మ, మలరాయుడు, గన్ని మల్లేష్ పురిడీతి ప్పయ్య, ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర–శింగనమల: మండల వ్యాప్తంగా రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ, ఏపీ రైతు సంఘం నాయకులు కోరారు. రైతులతో కలిసి వేరుశన కాయలు, పత్తి పంట, ఆముదం పంటలను పరిశీలించారు. తదనంతరం కల్లుమడి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకట రాముడు, శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్తో పంటల పరిస్థితిపై రైతులు పడుతున్న ఇబ్బందులను అధికారులకు విన్నవించారు. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లాఅధ్యక్షులు చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ శింగనమల మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా వేరుశెనగ, పత్తి, కంది, ఆముదం,మొక్కజొన్న, సద్ద,తదితర పంటలతో పాటు ఉద్యాన పంటలు కూడా ప్రకృతి వైపరీత్యాల వలన నష్ట పోయారని, రైతులు పెట్టిన పంటలన్నీ పెట్టుబడి చేతికి రాక అప్పుల పాలవుతున్నారన్నారు. వేరుశెనగ రైతుల పరిస్థితి చూస్తే పంట నూర్పిడి చేసి, కల్లాల్లో పోసుకొని గిట్టుబాటు ధరలేక, కొనేవారు లేక దిక్కుతోచక ఆందోళన చెందుతున్నారని, రైతులు పెట్టిన పంటలు చీడపీడలతో పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని, తుఫానుకు అన్ని పంటలు దెబ్బతిన్నాయన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రైతులు, గురుమూర్తి, చంద్రమోహన్, సురేష్, ఓబులేష్, నల్లప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎస్ఎస్సార్ -2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

విశాలాంధ్ర–అనంతపురం: అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మంగళవారం ఎస్ఎస్ఆర్ -2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా జిల్లాలో 20,20,441 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 2,226 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,98,784 మంది, మహిళా ఓటర్లు 10,21,412 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 245 మంది ఉన్నారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డ్రాఫ్ట్ పబ్లికేషన్ను విడుదల చేశామన్నారు. ఫైనల్ పబ్లికేషన్ 06.01.2025న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు డ్రాఫ్ట్ పబ్లికేషన్లను విడుదల చేసి ప్రదర్శించాలన్నారు. డిఆర్ఓ ఎ.మలోల, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరిం టెండెంట్ యుగేశ్వరి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ కనక రాజు, ఈడిటిలు సుజాత, వరప్రసాద్, సువర్ణ, రామకృష్ణ, నాగేంద్ర, హబీబా, ఆంజనేయప్రసాద్, ఐటి ప్రోగ్రామ్ ఇంజనీర్ శివశంకర్ పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలం లేక అగచాట్లకు గురవుతున్న విద్యార్థినిలు

విశాలాంధ్ర - రాయదుర్గం: రాయదుర్గం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు తమ సైకిళ్లలను నిలుపుకోవడానికి సరైన పార్కింగ్ స్థలం లేక ఆగచ్చట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలతో పాటు కళాశాల ఉండటం మొత్తం విద్యార్థుల సంఖ్య దాదాపుగా వెయ్యి మందికిపైగా విద్యార్థినిలు చదువుకుంటున్నారు. ఈ పాఠశాల ప్రధాన రోడ్డు పక్కన ఉండడం సైకిల్లను పార్కింగ్ చేయడం వలన ట్రాఫిక్ సమస్య కూడా ఎదువుతుంది,దీనంతటికీ కారణం ఫుట్ పాత్ వ్యాపారాస్తులు, స్కూల్ కాంపౌండ్ గోడకు అనుకోని ఆక్రమణలు ఏర్పాటు చేసుకొని వ్యాపారలు చేస్తూ ఇటు విద్యార్థులను, అటు ట్రాఫిక్కు సమస్యగా మారుతున్నారు. అసలు స్కూల్కు పార్కింగ్ స్థలం అనేది లేకుండా ఆక్రమించారు. విద్యార్థుల తమ సైకిళ్లలు రోడ్ మీద నిలబెడుతూ ఉండడం అటుగా వెళ్లే వాహనాలు తమ సైకిళ్లలను ఢీ కొట్టుకొని వెళ్తున్నాయని తమ కష్టాలు చెబుతున్నారు. ఈ పాఠశాలలో ఎన్నో కార్యక్రమలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరవు తుంటారు కానీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం వీరికి కనపడవని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్ పక్కన ఏర్పాటు చేసుకున్న ఆక్రమణలు తొలిగించి విద్యార్థుల కోసం పార్కింగ్ స్టాండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థినిలు కోరుతున్నారు.

నాణ్యతలో రాజీ పడకుండా రోడ్లు వేయాలి

విశాలాంధ్ర–రాప్తాడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో వేస్తున్న సీసీ రోడ్లను నాణ్యతలో రాజీ పడకుండా వేయాలని ఎంపీడీఓ పి.విజయలక్ష్మి సూచించారు. మంగళ వారం హంపాపురం గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్లను పరిశీలించారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీచేసి ఉద్యోగులు సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. అనంతరం రామనేపల్లి గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్లను పరిశీలించారు. రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో పీఆర్ జెఈ కిషోర్, పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్ కుమార్, దివాకర్, వీఆర్ఓ శిరీష, ఎంపిటిసి మోదుపల్లి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ నంబూరి మధుచౌదరి, వాటర్ షెడ్ చైర్మన్ యోగేంద్ర చౌదరి నాయకులు నంబూరి ప్రతాప్, తదితరులు ఉన్నారు.

ఎమ్పీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర–ఆత్మకూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎంపీడీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం, హౌసింగ్, గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీ పరిపాలన అభివృద్ధి, పల్లె పండుగ ద్వారా చేపట్టిన పనుల ప్రగతి మొదలగు వాటి గురించిన సమీక్ష సమావేశం నిర్వహించబడింది. పల్లె పండుగలో రూ.5 కోట్లతో సిమెంట్ రోడ్లు కాలువలు, ఫారం పాండ్లు, పండ్లతోటల పెంపకం తదితర పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజుల్లో పూర్తి చేయవలసిన పనులను గ్రామపంచాయతీ వారీగా నిర్దేశించి పనులను 100 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. డివిజనల్ పంచాయతీ అధికారి సుమన జయంతి, ఎంపీడీవో జి.లక్ష్మీనరసింహ, ఈఓఆర్డి కామాక్షి, ఏఈ హౌసింగ్ జమీల్బాష, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ భాస్కర్ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండలంలోని సోమలాపురం శివారులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం డి.హిరేహల్ స్టేషన్కి తరలించి, కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

మా పొలంలోకి దారి కల్పించండి..

విశాలాంధ్ర–గార్లదిన్నె: పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా పోయిందని పాపినేపాల్యం గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్కి గ్రీవెన్స్లో అర్జీ నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం గార్లదిన్నె తాహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, కానిస్టేబుల్స్ సిబ్బందితో గ్రామానికి సందర్శించారు. మా పొలాలకు వెళ్లే దారి కల్పించండి అని రైతులు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఉమామహేశ్వరి దృష్టికి తీసుకుని వెళ్లారు. పొలాల నుంచి పంటను తెచ్చుకోవాలన్నా, పశువుల కల్లాల వద్ద వెళ్లాల న్నా ఇబ్బంది పడుతున్నామని చెప్పారు.

ఇంటింటా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర–యాడికి: టీడీపీ సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా యాడికి గ్రామంలోనీ చౌడేశ్వరి కాలనీలో సభ్యత్వం నమోదు కార్యక్రమం ఇంటింటా టిడిపి సభ్యత్వం గురించి ప్రజలకు వివరిస్తూ మంగళవారం సభ్యత్వ నమోదుచేయడంజరిగింది. కార్య క్రమంలో భాగంగా బీసీ సెల్కన్వీనర్తి రంపురం నీలకంత, విజన్బ్సాల్వి శ్వంకూన వెంగ్సొరపల్లె చలపతి, వంకంనాగరాజుమోహన్,వీరేష్, యల్లపు లక్ష్మీ నారాయణ సింహల వీరాంజనేయులు, దాసరి తిరుమలేష్, పల్ల ఆంజనేయులు, సింహల భాస్కర్, పవన్వంకం ఉపేంద్ర పాల్గొన్నారు.

పీపీ రాచమల్లును అభినందించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర – నార్పల: ఇటీవల రెండు కేసుల్లో 8 మందికి జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా కోర్టులో తీర్పులు వచ్చేలా బాధితుల తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డిని మంగళవారం జిల్లా ఎస్పి జగదీశ్ అభినందించారు. మంగళవారం క్రైమ్ మీటింగ్లో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైల సమక్షంలో అభినందిస్తూ, ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం అందించారు. అభినంద నలు అందుకోవడం లాంటివి జరగడం ఇదే మ్మెదసారి కావడం విశేషం.

ప్రతి విద్యార్థి అపార్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర–శెట్టూరు: ప్రతి విద్యార్థి అపార్ సంఖ్య నమోదు చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు. మంగళవారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్న 6024 విద్యార్థులు, తల్లి దండ్రులు పాఠశాల సందర్శించి జననము, డేట్ అఫ్ బర్త్, ఇంటి పేర్లు వారి ఆధార్ కార్డు ఆధారంగా సరి చేసుకోవాలని సూచించారు. అపార్ ద్వారా భవిష్యత్తులో అనేక మైన ప్రయోజనాలకు విద్యార్థులకు పొందుతారన్నారు.

పీఎంజేజేవై, పీఎంఎస్బీవైకు ఇన్సూరెన్స్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర–కణేకల్లు: మండలం ప్రీతి మండల సమైక్యలో పీఎంజేజేవై, పీఎంఎస్బీవైలలో మహిళా సంఘాల సభ్యులను చేర్పించాలని రాయదుర్గం ఏరియా కోఆర్డినేటర్ గోవిందప్ప అన్నారు. మంగళవారం మండల సమైక్య సమావేశంలో ఈ ఇన్సూరెన్స్ పథకాల గురించి ఆయన వివరించారు. సభ్యుల్లో కుటుంబం పెద్దను కోల్పోయినప్పుడు మానసికంగా, ఆర్థికంగా వెనకపడకుండునట్లు చూడ వలసిన బాధ్యత మనందరి మీద ఉందనిన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు, ఇతర బ్యాంకు మేనేజర్ పాల్గొన్నారు.

కొండాపురంలో పార్టీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర–పామిడి: పామిడి గ్రామ పంచాయతీలోని పి.కొండాపురం గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, రంగస్వామి యాదవ్, మండ్ల శ్రీనివాసులు, మండ్ల రాజు, మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

విత్తన ఉత్పత్తి పథకంపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర–శింగనమల: మండల పరిధిలోని కళ్ళుమడి రైతు సేవ కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు, అనంతపురం, డిఆర్సి నుండి ఏడిఏ శైలజ కుమారి ఏవో, శ్రీనివాసులు, శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ ఏఈఓ ప్రసాద్లు మాట్లాడుతూ వరి సాగులో మెలకువలు, సాగు విధానాలు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు రావడానికి మెలకువలు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అంతర పంటలు, బార్డర్ క్రాప్, ట్రాప్ క్రాప్, పంటలు వేసుకొని వాటి ఉపయోగాలు తెలియచేశారు. ఏఈవో అక్కమ్మ, కల్లుమడి రైతు సేవ కేంద్రం నవీన్, తరిమెళ్ల రైతు సేవా కేంద్రం ఎంపీఈఓ ఆది నారాయణ రైతులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్లకు బహిరంగ వేలం

విశాలాంధ్ర–కణేకల్లు: కనేకల్ గ్రామంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్లకు సంబంధించిన రూములను బహిరంగ వేలం వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎమ్మెల్ఎన్ ప్రసాద్ తెలిపారు. ఈ వేలం నందు పాల్గొను పాటదారుడు రూ.10 వేలను ముందుగా డిపాజిట్చేసి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. గ్రామపంచాయతీకి ఎలాంటి పన్నులు, లైసెన్సులు గాని బకాయిలు ఉండరాదని తెలిపారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర–పుట్లూరు: అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు పుట్లూరు మండల పరిధిలోని అరకటవేముల గ్రామ పరిధిలో వెలుచున్న 544డి విస్తరణ పనులను పరిశీలించడం జరిగింది అనంతరం కొంత మంది రైతులకు నష్టపరిహారం రాని వారితో గ్రామసభ నిర్వహించారు. ఎవరికైనా నష్టపరిహారం రాకపోతే భయపడాల్సిన అవసరం లేదని ఆధారాలతో తహశీల్దార్ని సంప్రదించాలని తెలిపారు. తహశీల్దార్ శేషారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, హైవే అథారిటీ వారు పాల్గొన్నారు.

కార్తీకమాస ఉత్సవాలపై ఈవో సమీక్ష

విశాలాంధ్ర–ఆత్మకూరు: మండలంలోని పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు జరగబోవు కార్తీక మాసము ఉత్సవాలకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకుఆత్మకూరు మండలం అధికారులతో ఈవో బి.బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, తహశీల్దార్ లక్ష్మీ నాయక్ ఇతర మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్ ఎర్రి స్వామి, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది,అందరూ పాల్గొన్నారు. కార్తీక మాస ఉత్సవములకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారవి. భక్తులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు పై తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు.

కానిస్టేబుల్కు ప్రశంసా పత్రం అందజేత

విశాలాంధ్ర–కణేకల్లు: కణేకల్లు మండలంలో వివిధ గ్రామాల ప్రజలకు సంబంధించిన దాదాపు పదివేల ఫోన్లు పోగొట్టుకున్న వాటిని రికవరీచేసి ప్రజలకు అందజేయడంలో కీలకపాత్ర పోషించిన కనేకల్ మండలం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సూర్యనారాయణకు జిల్లా ఎస్పీ జగదీష్ ప్రశంస పత్రం అందించి, ఆయనన్ను అభినందించారు.

ఓటమిలోనే విజయ శిఖరాలు..

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: ఓటమిలోనే విజయ శిఖరాలను అధిరోహించే శక్తి సామర్థ్యాలు ఉంటాయని కేంద్రీయ విశ్వవిద్యాలయం తమిళనాడు ఆచార్యులు ఎ.చంద్రమోహన్ పేర్కొన్నారు. జేఎన్టీయూ ఎంబీఏ విభాగంలో స్కిల్ డెవలప్ మేనర్ , లీడర్ షిప్ క్వాలిటీస్ అనే అంశం అవగాహన సదస్సును డాక్టర్ టి. కిషోర్ కుమార్ అసోసియేట్ ప్రొఫెసర్, గ్లోబల్ అకాడమి అఫ్ టెక్నాలజీ, బెంగలూరు, మెకానికల్ విభాగాధిపతి టి. నారాయణరెడ్డి జ్యోతి ప్రచురణ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న సమయాన్ని నిరంతరం పుస్తకాలపై అధ్యయనం, పరిశోధనకు వెచ్చించాలని అన్నారు. సమయస్ఫూర్తి, కార్పొరేటర్ రంగంలో వస్తున్న మార్పులకు దీటుగా ఎదుర్కొనే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.మహ మ్మద్, డాక్టర్ బిసి లక్షన్న, డా.విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి..

విశాలాంధ్ర –నార్పల: మండలం పరిధిలోని బొందలవాడ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ నందు మంగళవారం సిడీపీఓ ఎం.భారతి ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రపంచ ఐక్యత దినోత్సవం కార్యక్రమంలో భాగంగా బొందలవాడ సెక్టార్ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. దేశ సేవలో ఆయన పాత్ర, అయన అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ మధుమాలిని, వర్కర్స్ పద్మావతి, భాగ్యమ్మ, లక్ష్మీనరసమ్మ అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో సెక్టార్ సమావేశం

విశాలాంధ్ర–గుత్తి: పట్టణం ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం సిడిపిఓ ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో గుత్తి, పామిడి,గుంతకల్ రూరల్ మండల అంగన్వాడీ కార్యకర్తలకు సూపర్వైజర్లతో కలిసి సెక్టార్ సమావేశం నిర్వహించారు. సిడిపిఓ ఢిల్లీశ్వరి మాట్లాడుతూ పోషణ పక్వాడ, విద్యార్థులకు ఎత్తు బరువులు కచ్చితంగా వేయించాల న్నారు. అంగన్వాడి పాఠశాలలోని బాత్రూంలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, చీలిన గోడలను మరమ్మత్తులు చేయించాలన్నారు. సిడిపిఓ ఢిల్లీశ్వరి, సూపర్వైజర్లు నాగేశ్వరి, పుష్ప, షాహిదా, గౌరి, శ్రీదేవి, కృష్ణవేణి, రామ లక్ష్మమ్మ, లక్ష్మి నారాయణమ్మ, కోఆర్డినేటర్ యుగంధర్ పాల్గొన్నారు.

పార్కింగ్ అడ్డగా స్టేట్ బ్యాంక్..

విశాలాంధ్ర- నార్పల: పార్కింగ్ అడ్డగా మారిన స్టేట్ బ్యాంక్. ఇక్కడ పార్కింగ్ స్థలాలు లేకపోవడం వల్ల ద్విచక్ర ఇతర వాహనాలు రోడ్డు మీద దర్శనమిస్తున్నాయి. దీంతో రహదారుల మీద వెళ్లే వాహనా దారులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో బ్యాంకు వచ్చే ప్రజలు రోడ్డు మీద వాహనాలు నిలుపుతున్నారు. కొందరు అనవసరంగా వారి వాహనలు స్టేట్ బ్యాంకు సమీపంలో పార్కింగ్ చేసి వెళ్ళిపోతున్నారు. పట్టణాలకు ఆసుపత్రులకు బ్యాంకులకు ఇతర పనుల మీద నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. స్టేట్ బ్యాంకు సమీపంలో బస్సు వెళ్ళేటప్పుడు అడ్డంగా ఉన్న వాహనాలు పక్కకు తీసి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

విశాలాంధ్ర–అనంతపురం: కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళ వారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం ఎంపీ, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మలోల, జడ్పి సిఈఓ వెంకట సుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కలయికతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలు అమలు చేయడం జరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి దేవి పాల్గొన్నారు.

పరిశోధనలకు జీవనాడి.. మెకానికల్ ఇంజనీరింగ్

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: పరిశోధనలకు జీవనాడి మెకానికల్ ఇంజనీరింగ్ అని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతి విశ్వ విద్యాలయం ఇంచార్జ్ ఉపకుల పతి ఆచార్య హెచ్.సుదర్శన రావు అన్నారు. మంగళవారం అనంతపురం విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం అద్వర్యంలో డైనమిక్స్ - 2024 అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలు మీద దృష్టి పెట్టాలన్నారు. విద్యా ర్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాల అన్వేషణ కాకుండా పరిశోధనలు చేసి అద్భుతాలు సృష్టించి దేశ అభివృద్ధిలో తమవంతు సాయం చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నా రెడ్డి అధ్యక్షత వహించారు. యూనివర్సిటీ డైరెక్టర్లు, మెకానికల్ విభాగ్యపతి కళ్యాణి రాధా, ప్రో.చంద్ర మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి పెట్టండి : ఎంపీపీ

విశాలాంధ్ర–శెట్టూరు: గ్రామీణ సమస్యలపై మండల స్థాయి అధికారులు దృష్టిపెట్టాలని ఎంపీపీ లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డియల్ డీఓనాగేశ్వర రావు, ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు, తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టి, వైస్ ఎంపీపీ చెవుల క్రిష్టప్ప ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈసందర్భంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో విద్యుత్ ,త్రాగునీరు, రహదారులు, విద్యా, వైద్యం, పెండింగ్లో ఉన్న రహదారుల పునర్నిర్మాణాలు తదితర అంశాలపై ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సంబంధిత అధికారులపై ప్రశ్నించారు. ములకలేడు గ్రామంలో నెలకొన్న చెరువులో ఉన్ననీరు లీకేజీలపై ఎంపీటీసీ సభ్యులు ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బొచ్చుపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమయానికి శ్రీరామిరెడ్డి తాగునీరు ప్రజలకు అందక పోవడం చాలా బాధాకరమన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేంద్ర ప్రసాద్, డాక్టర్ తరుణ్ సాయి, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ, హార్టికల్చర్ అధికారి గౌస్ బేగం అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర–అనంతపురం: ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలు ఆవరణలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారభించారు. అనంతరం ఎస్పీ సైతం జనరల్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఉచితంగా ఈసిజి, 2డీ ఎకో, డెంటల్, కంటి పరీక్షలు, బిపి, తదితర పరీక్షలు ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది నిర్వహించారు. అదనపు ఎస్పీ డివి రమణమూర్తి, ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాష, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాష, ఎస్బీ సిఐ ధరణీకిశోర్, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి: ఎస్టీయూ

శాలాంధ్ర–నార్పల: నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఈఓను జిల్లా ఎస్టియూ నాయకులు మంగళవారం కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని, జిల్లాను విద్యారంగంలో మొదటి స్థానంలో నిలపాలని ఆశిస్తున్నామన్నారు. జిల్లా లో దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న వివిధ డిఎస్సిలలో సెలెక్ట్ అయిన అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్, సీనియారిటీ లిస్టులు విడుదల చేయాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల రాష్ట్ర కన్వీనర్ ఫణి భూషణ్, ఉపాధ్యాయ వాణి కో కన్వీనర్ జి కిషోర్ జి.మల్లి కార్జున, మండల నాయకులు బాల్జీ నాయక్, కరణం చంద్ర శేఖర్ స్వామి, రామంజ నేయులు, వై.రవి, నగర నాయకులు సురేష్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

యాడికి మండలంలోని చందన గ్రామానికి చెందిన వలిపి రెడ్డి శివారెడ్డి కుమార్తె వలిపి రెడ్డి సావిత్రి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 908/2013లోని సర్వే నంబర్లు 672- ఏ,688 లోగల4.35 విస్తీర్ణం గల 13-09-2013 తేదీ నాడు రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్లు యాడికి మండల రిజిస్టర్ కార్యాలయ పరిసర ప్రాంతాలలో 20-9-2024 తేదీన పోయినవి. కావున సదరు ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు దొరికినయెడల 6304192298 ఫోన్ నెంబర్కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నాము.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, అక్టోబర్ 2024

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-రామగిరి: రక్తదానం ప్రాణదానంతో సమానమని, అన్ని దానాల్లోకెల్లా రక్తదానం చాలా గొప్పదని, చేసేందుకు ముందుకు రావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని పరిటాల శ్రీరామ్, ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్.నారాయణ చౌదరితో కలిసి మొక్కలు నాటడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ తోపాటు మండలంలోని యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత రెండ్రోజులుగా మండల వ్యాప్తంగా రక్తదాన శిబిరంపై అవగాహన కల్పించామన్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా గతంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అవసరాల నేపథ్యంలో రక్తం సరైన సమయంలో అందిస్తే ప్రాణాలు నిలబెట్టవచ్చన్నారు. పోలీసులు ఈ శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని, విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తుంటారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ దాసరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ, తెలుగు యువత అధ్యక్షుడు లింగా శ్రీధర్ నాయుడు, మాజీ ఎంపీపీ పరందామయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల బకాయిల వసూళ్లలో రాజీపడొద్దు : మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్మన్ ఉమర్ ఫరూక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పాల్గొని మంత్రి ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ పెనుకొండ పట్టణాభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేద్దామని, పన్నుల బకాయి వసూళ్లలో రాజీపడొద్దని మున్సిపల్ అధికారులకు పెనుకొండలో మౌలిక వసతుల కల్పన అధిక ప్రాధాన్య మిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో శ్రీకృష్ణదేవరాయులు, బాబయ్య స్వామి ఉరుసు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు, మంత్రి వెల్లడించారు. పెనుకొండ మున్సిపాల్టీలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్య మిస్తున్నామన్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కియా వంటి పరిశ్రమలు ప్రస్తుతం పెనుకొండలో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలను తీసుకురాను న్నామని, ఈ నేపథ్యంలో పట్టణంలో మౌలిక వసతుల కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వంపైనే కాకుండా సొంతంగానూ ఆదాయ మార్గాల పెంపుదలపై మున్సిపల్ అధికారులు దృష్టిసారించాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చూపొద్దన్నారు. పన్నుల బకాయిల వసూళ్లలో రాజీపడొద్దని, రాజకీయ ఒత్తిళ్లను పట్టించుకోవొద్దని మున్సిపల్ అధికారులకు మంత్రి స్పష్టంచేశారు. అధికార, ప్రతిపక్షాలు సైతం పట్టణ అభివృద్ధిలో రాజకీయాలకతీతంగా వ్యవహరించాలని సూచించారు. తమకు ట్యాక్స్ గా ఎక్కువగా వేశారని ఇటీవల కొంతమంది తనను సంప్రదించారని తెలిపారు. పన్నుల విధింపు కంప్యూటరీకరణ ప్రకారమే జరుగుతోందని, ఎంత పన్నువస్తే అంతా చెల్లించాల్సిందేనని తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

విశాలాంధ్ర-కదిరి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి విష్ణు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కోరారు. మంగళవారం పట్నం సమీపంలో ఆటో కారు ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు. విద్యార్థి కదిరి పట్టణంలో బాలుర కళాశాలలో ఇంటర్ చదువుతూ మృతి చెందడంపై తల్లి దండ్రుల రోదనతో పలువురు విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిషత్ సమావేశం భవనంలో మంగళ వారం మండల సర్వసభ్యసమావేశం తాత్కాలిక ఎంపిపి హరితరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు అంగనవాడి విద్యుత్ ఉపాధి హామీ సిరికల్చర్ ఆర్టిసి పంచాయతీ రాజ్ వ్యవసాయ పశువైద్య ప్రాథమిక వైద్య తదితర శాఖల పై సభ్యులు అధికారులతో పంచాయతీ పరిధిలో గల సమస్యలను వెలిబుచ్చారు. అధికారులు సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రామ్ కుమార్, రెవిన్యూ సూపరింటెంట్ శ్రీనివాస్ మూర్తి, హౌసింగ్ ఖాజామండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా తొమ్మిదో జాతీయ ఆయుర్వేద దినోత్సవం

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహిళా కళాశాల నందు సంతేబిదనూరు వై.అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా ధనంతరి తరిజయంతితోపాటు తొమ్మిదో జాతీయ ఆయుర్వేద దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంతేబిదనూరు ఆయుర్వేద వైద్యురాలు అనురాధ మాట్లాడుతూ, ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి భగవానుడు క్షీర సాగర మథనములో ఉద్భవించిన సందర్భంగా ధన్వంతరి జయంతిగా జరుపుకొందురన్నారు. ఆయుర్వేద దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆయుర్వేద వైద్యులు దీనిని ఆయుర్వేద దినోత్సవంగా పటించారన్నారు. ఈ ఏడాది తొమ్మిదో జాతీయ ఆయుర్వేద దినోత్సవంగా, ఆయుర్వేదం ప్రపంచ ఆరోగ్య కోసం పాటుపడుతుందన్నారు.

కలుషిత నీటితో జనంలో భయం..



విశాలాంధ్ర- చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని కాపు చన్నంపల్లి సమీపంలో గల భైరవకుంట చెరువులో త్రాగునీటి బోరు బావి మునగడంతో వాటి నుంచి వచ్చే కలుషిత నీటితో జనంలో భయం పట్టుకుంది, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. ఈ చెరువులోనే కాపు చన్నంపల్లి, కాలనీ, వాసులకు తాగునీటి బోరు బావి ఏర్పాటు చేశారు. అది మునగడంతో, ఆ చెరువులోకి కస్తూరిబా పాఠశాల నుండి వెలువడే మురుగునీరు, చిలమత్తూర్ లోని వ్యర్థపదార్థాలు తీసుకువచ్చి డంపు చేయడంతో వాటిలో నుంచి వచ్చే దురవాసనలతో కూడిన నీరు చెరువులో కలవడంతో అదే నీరు బోరుబావు నుండి గ్రామంలోకి వస్తున్నాయి. గ్రామస్తులు ఆ నీరు వాడడంతో జనంతో పాటు పశువులకు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయంపై పంచాయతీ కార్యాలయంలో పలుమార్లు విన్నవించిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఆ తాగునీటి వ్యవహారంపై పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఆ బోరుబావి నుండి వచ్చే నీరు విపరీతమైన వాసన నలుపు రంగుగా వస్తున్నది. ఆ నీరు వాడడం వద్దు అంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ నీరు వాడితే రోగాలు బారిన పడడం తప్పదంటూ కొంతమంది మేధావులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తాగునీటి బోరుబావుని మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోనూ జాతీయ రహదారి మీద వాహనదారులు పాటించవలసిన నియమ నిబంధనలు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి ఉండవలసిన నియమ నిబంధనల గురించి, మంగళవారం పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో అనేకచోట్ల ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వాహనదారులకు నియమ నిబంధనలు తెలియజేయడానికి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు, వీటిని చూసి వాహనదారులు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

జిల్లాస్థాయి షూటింగ్ బాల్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని షూటింగ్ బాల్ జట్టును మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బాల బాలికల షూటింగ్ బాల్ ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి బాలబాలికల సబ్ జూనియర్ విభాగంలో పోటీలకు జిల్లాలోని 11 స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 12 మంది అబ్బాయిలు, 12 మంది అమ్మాయిలు జిల్లా జట్టుకు ఎన్నికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల అనంతపురం జిల్లాలోని నార్పల మండల కేంద్రంలో జరిగే 43వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్లో పోటీలలో పాల్గొంటారని తెలిపారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జగదీష్, సత్య సాయి జిల్లా సెక్రెటరీ పూల ప్రసాద్, పీడీలు ఉషారాణి, నాగరాజు, లక్ష్మీనారాయణ, పీఈటిలు, స్వర్ణ కుమారి, చెన్నకేశవ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ కుమార్- అండర్/14 టేబుల్ టెన్నిస్ నవంబర్ 8,9 తేదీలలో నంద్యాలకు, మధుసూధన్ -అండర్/17 టేబుల్ టెన్నిస్ నవంబర్ 2 వ3 వతేదీలలో నంద్యాల, సాయికుమార్ - అండర్17 నెట్ బాల్ నవంబర్ 7,8 తేదీలలో నెల్లూరు జిల్లా ఆత్మకూరులో, శశిధర్ - అండర్/14 బాస్కెట్ బాల్ నవంబర్ 1,2 తేదీలలో గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను హెడ్మాస్టర్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర, టీచర్లు వేణుగోపాల్, హేమలత ,శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి ,ప్రసాద్ బాబు లలితమ్మ శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు వి.నాగేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు హిందీ పండిత్ వేణుగోపాల్, హేమలత,గారు శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ బాబు , లలితమ్మ శుభాకాంక్షలు అని తెలియజేశారు. అక్కడ కూడా రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధించే విధంగా మంచి ప్రగతిని చూపాలని తెలిపారు.

అపార జనరేషన్ ప్రక్రియను పూర్తి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: అపర జనరేషన్ ప్రక్రియను విద్యార్థులకు త్వరితగతిన పూర్తి చేయించాలని ఆర్జెడి శ్యాముల్ తెలిపారు. కొత్త చెరువులోనే డీఈఓ కార్యాలయాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేసి అందులోనే రికార్డులను పరిశీలించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన డీఈవో కిష్టప్ప ఆయనకు స్వాగతం పలికారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అపార జనరేషన్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. ఇందులో ఎంఈఓలు పాఠశాల హెచ్ఎంలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి కార్డ్ ప్రక్రియను సీసీఈ మార్కుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వివరాలను ఇందులో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పూర్తి చేయాలని, సంబంధిత వారికి సూచించారు. డీఈవో కిష్టప్ప, జిల్లా వృత్తి విద్యల అధికారి లాజర్, ఎంఈఓ జయచంద్ర, హెచ్ఎంలు రమీజా బేగం, వాణి భాయ్ పాల్గొన్నారు.

ఎన్జీజీవోఎస్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో హెూంలో ఏపీ ఎన్జీజి ఓఎస్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా ట్రెజరీ అధ్యక్షులు ఫరూక్ అహ్మద్, జిల్లా ట్రెజరీ కోశాధికారి అనంతయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ప్రకటించారు. ఈ కమిటీలో చైర్మన్గా డి.శంకర్ నారాయణ, వైస్ చైర్మన్గా ఎస్.హరీష్ రావు, వైస్ చైర్మన్-2గా ఎస్ సురేష్ నాయక్, కన్వీనర్గా డి.శ్రీనివాసులు, క్యాషియర్గా సి.కృష్ణప్ప, ఈసీ మెంబర్ గా శ్రీ వెంకటరమణ, శ్రీ విష్ణువర్ధన్ రెడ్డిను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు రవికుమార్లు మాట్లాడుతూ ఈ నూతన కమిటీలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ ఉద్యోగుల యొక్క సమస్యల పరిష్కారానికి కీలకపాత్ర వహించాల్సిన అవసరమెంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు చలపతి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కార్యకర్త మృబతికి నివాళులర్పించిన మంత్రి

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని శిరగవాండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త వడ్డీ వెంకట రామప్ప గుండెపోటుతో మృతిచెందారు. మంగళ వారం వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు, టీడీపీ జెండా కప్పి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అధైర్య పడకండి, పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం నుమంత్రి సవితమ్మ అందజేశారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, రాజా రెడ్డి, నిడిమామిడి, బిజెపి నాయకులు బొట్టు శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, పచ్చ అశోక్, నరేంద్రతో పాటు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురంలో ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-అమరాపురం: మండల కేంద్రంలోని గుండేగౌడ హాస్పిటల్ లో మంగళ వారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి హాజరై ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.మురళి కృష్ణ, డాక్టర్ గుండేగౌడ, డాక్టర్ వీరన్నగౌడ, డాక్టర్ అర్షద్, డాక్టర్ మదు, పునీత్ కుమార్, హెకో టెక్నీషియన్ ఉషా, స్టాఫ్ నర్స్ హేమ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గుండె సమస్యతో విచ్చేసిన రోగులకు డాక్టర్ మురళికృష్ణ వైద్య సేవలను అందించారు. ఈ శిబిరం నందు ఉచితంగా ఈసీజీ, హెకొ తదితర సేవలను అందించారు. గుండె గౌడ ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ గుండే గౌడ, సిబ్బంది సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర వాల్మీకి సాధికారిత సభ్యుడు మంజునాథ, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘుయాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా తొమ్మిదో జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మెయిన్ బజార్ జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ఆపోజిట్ వద్దగల విజయలక్ష్మి ఆయుర్వేద అండ్ ఫిజియోథెరపీ క్లినిక్ లో ఘనంగా 9వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం వేడుకలను ఆయుర్వేద డాక్టర్లు శీబా నగేష్ గుప్తా, శీబా సంగీత, శీబా సుస్మిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అర్చకులచే ధన్వంతరి చిత్ర పటానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆది వైద్యుడు, దేవ వైద్యుడు, ఆరోగ్య ప్రదాత అయిన భగవాన్ శ్రీ ధన్వంతరి పాల సముద్రం నుంచి ఉద్భవించడం జరిగిందని తెలిపారు. ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించి గత తొమ్మిది సంవత్సరాలనుండి సంపూర్ణ ఆరోగ్యకరమైన రోగరహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న, మంచి ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ధన్వంతరి జయంతిని, జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలుగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఆయుర్వేద సలహాదారులైన శీబా రామలింగయ్య నిర్వహించడం జరిగిందని తెలిపారు. ధన్వంతరి అనుగ్రహం లభిస్తే దీర్ఘ రోగాలు అసాధ్యకరమైన రోగాలను కూడా అధికమించి పరిపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారని తెలిపారు. దీర్ఘాయుష్షుగా ప్రతి వ్యక్తి జీవించడానికి ఆయుర్వేద వైద్యము మాత్రమే కలదని తెలిపారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం జిల్లాలోని ధర్మవరంలో త్వరలో ఆయుర్వేద కళాశాలను ఏర్పాటు చేయడానికి కృషిచేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్కు ప్రత్యేక కృతజ్ఞతలను వారు తెలియజేశారు. మేనేజింగ్ డైరెక్టర్లు తోపాటు జిల్లా అటపా ఇంచార్జ్ లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సోమందేపల్లి: చేనేతలకు ప్రభుత్వం కల్పించే చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జౌళి శాఖ ఆర్డిడి రాజారాం, ఏడి రామకృష్ణ తెలిపారు. స్థానిక మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వం అందించే చేనేత పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతలు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని దీనివలన చేనేత ముడుసరకుపై ఐదు శాతం జీఎస్టీ రాయితీ 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆర్ఎంఎస్ఎస్ పథకం ద్వారా 15శాతం యార్న్ సబ్సిడీ ముద్రా రుణాలు అందించడం జరుగుతుందని, 90 శాతం సబ్సిడీతో జాకార్డులు లిఫ్టింగ్ మిషన్లు తదితర తదితర పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఓ పవన్ కుమార్, సిడిఈ శివ గోవర్ధన్, డిజైనర్ ప్రసన్న, టీడీపీ మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, పవన్ కన్వీనర్ వడ్డే సురేష్, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, గట్టా మహేంద్ర, గోపాల్, తదితరు నాయకులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి..

విశాలాంధ్ర-ధర్మవరం: దీపావళి పండుగ రోజున టపాసులు కాల్చినప్పుడు కుటుంబ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలను పాటించి, దీపావళిని ఆనందం గా జరుపుకోవాలని రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డా.ఎస్.నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్బిఐ కాలనీలో గల మధు కన్ను అండ్ వృద్ధుల వైద్యశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజలకు టపాసులు కాల్చేతప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వారు వివరించారు. తొలుత ధర్మవరం పట్టణము, గ్రామ ప్రజలకు వారు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ రోజున బాణాసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని, తీసుకోకపోతే ముఖానికి గాయాలు, కంటికి గాయాలు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. కంటిలోని నల్ల గుడ్డుకు గాయం కాకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలందరూ పై విషయాలను గమనించి ప్రమాదాలు లేకుండా దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని వారు కోరారు.

యోగ చికిత్స శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పిఆర్టి వీధిలోని శ్రీ శక్తి భవన్లో సేవా భారతి ఆధ్వర్యంలో ధర్మవరం యోగా చికిత్స శిబిరములకు విశేష స్పందన రావడం జరిగిందని నిర్వాహకులు తిరుమలేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ చికిత్స శిక్షణకు ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవా ప్రముఖులు, కేశవ్ గురూజీ వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఈ యోగా చికిత్స శిక్షణ శిబిరంలో మోకాళ్ళ నొప్పి, ఒళ్ళు నొప్పులు, తదితర వ్యాధులకు పరిష్కార మార్గంగా చికిత్సలను అందించారు. అంతేకాకుండా సయాటిక్ బ్యాక్ పెయిన్, డయాబెటిస్ మోకాలి నొప్పి తదితర వాటికి యోగా ద్వారా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. సహాయకులుగా రామన్న, ఈశ్వరయ్య, నరేష్ బాబు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఒకటో వార్డు గూడ్ సెట్ కొట్టాలకు చెందిన మందల మల్లికార్జున భార్య మందల మీనాక్షి ఇరువురు 10 రోజుల వ్యవధిలో మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబంలో ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా నిచ్చారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని జమ్మలబండ గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రతి పార్టీ కార్యకర్తలు సభ్యత్వం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని అధికసంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి, బూదిపల్లి జయరామప్ప, డాక్టర్ క్రిష్ణమూర్తి,, వైస్ సర్పంచ్ నాగేంద్ర, మాజీ ఎంపిటిసిలు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ భోజరాజు, గోపాల్ నాయక్, కెడి పాళ్యంమూర్తి, వైస్ నింగప్ప, స్కూల్ చైర్మన్ కరియన్న భీమేష్, బోగేప్ప, ఇఎస్ మంజునాథ్, ఫీల్డ్ అసిస్టెంట్లు తిమ్మారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

పగడ్బందీగా నైపుణ్య గణన సర్వే చేపట్టాలి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: యువతి, యువకుల నైపుణ్య గణన సర్వేను పగడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, ఇఓపిఆర్డి కేశవరెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నైపుణ్య గణన సర్వే పై సచివాలయ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన సర్వే నవంబరు 3 నుంచి ప్రారంబించి నెలాఖరులోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. యువతి, యువకుల్లోని నైపుణ్యత, సమగ్ర సమాచారాన్ని సర్వేలో సేకరించి, రికార్డులో నమోదు చేయాలని ఆయన సచివాలయ సిబ్బందికి సూచించారు. ఎటువంటి లోటు పాట్లకు ఆస్కారం లేకుండా సర్వేను పారదర్శకంగా చేపట్టాలని సిబ్బందికి వివరించారు. ఏఓ వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధిపై కలెక్టర్తో చర్చించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కలెక్టర్ చేతన్తో చర్చించారు. మంగళవారం ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయం కలిసి నియోజకవర్గంలో రోడ్లు, తాగు, సాగు నీరుతో పాటు పలు అంశాలపై చర్చించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళాలు

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షి పంచాయితీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రెస్ క్లబ్ కమిటి సభ్యులకు దాతలు విరాళాలు అందజేసారు. జడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి రూ.20 వేలు, కొండూరుకు చెందిన రియల్ఎస్టేట్ సతీష్ కుమార్ రూ.15 వేలు, మాజీ సర్పంచ్ శ్రీరామప్ప రూ.3వేల చొప్పున అందజేసారు. అదేవిధంగా కంచిసముద్రం గ్రామానికి చెందిన చంద్ర శేఖర్ రూ.10వేలు నరసింహారెడ్డి శ్రీరామిరెడ్డి, గోపాల్ ఒక్కొక్కరు రూ.5 వేలు చొప్పున రూ.15 వేల చొప్పున అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్జి ఎఫ్.యోగా అండర్-14, అండర్-17 పోటీలు అనంతపురంలోని అశోక్ నగర్లో గల ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగిందని, ఈ జిల్లా పోటీలో ఎస్జిఎఫ్ యోగాలో అండర్-14లో ఎనిమిదవ తరగతి చదువుతున్న కె.పవన్ కుమార్, అండర్-17లో 9వ తరగతి చదువుతున్న డి.జస్వన్ కుమార్ రాష్ట్రస్థాయికి ఎంపికగా, ఎస్జీఎఫ్ హాకీ అండర్-19లో అనంతపురంలో జిల్లాస్థాయి పోటీలు జరిగాయి. ఇందులో రాష్ట్రస్థాయికి యశ్వంత్ ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ పద్మశ్రీ తో పాటు అధ్యాపక బృందం, బోధనేతర బృందం, తోటి విద్యార్థులు, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న కమిషనర్

విశాలాంధ్ర-కదిరి: ఏపీ మెప్మా ఆధ్వర్యంలో 23 -24 సంవత్సరంలో పిఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేయడం రికవరీలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు అవార్డు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ అన్నారు. మంగళ వారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డు అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

కౌన్సిల్ సమావేశం వాయిదా..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఈ నెల 30న నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశము కొన్ని అనివార్య కారణముల వలన నవంబర్ ఒకటో తేదీ నాటికి వాయిదా వేయడం జరిగిందని పురపాలక సంఘం కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ధర్మారం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ బిజీ షెడ్యూల్ ఉన్నందున కౌన్సిల్ సమావేశంను మున్సిపల్ చైర్ పర్సన్ అనుమతితో నవంబర్ ఒకటవ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడునని వారు తెలిపారు. కౌన్సిలర్లు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

అమరుల త్యాగాల స్ఫూర్తితో రక్తదాన శిభిరం

విశాలాంధ్ర-కదిరి: పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో రక్తదాన శిభిరాన్ని నిర్వహించినట్లు పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 31 వరకు పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. సిఐ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ కల్పించడమేనన్నారు.

టపాసుల విక్రయదారులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: టపాసుల విక్రయదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్పి వెంకటేశ్వర్లు అమ్మకం దారులను హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో టపాసుల విక్రయ కేంద్రాలు పరిశీలించి అమ్మకం దారులకు తగిన సూచనలు ఇచ్చారు. దుకాణంలో ఫైర్ సేఫ్టీ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తహశీల్దార్ శ్రీధర్, సిఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 30, అక్టోబర్ 2024

జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

విశాలాంధ్ర- బొమ్మనహాల్: అక్టోబర్ 31న దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కళ్యాణ దుర్గం కమిటీ సభ్యుల మేఘరాజు ఆధ్వర్యంలో మంగళవారం బొమ్మనహాల్ మండలంలోని లింగాదాల్ గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్ని శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని, శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇళ్లను మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంది అని., ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక కళ్యాణ దుర్గం కమిటీ అధ్యక్షులు, సభ్యులు మేఘరాజు, రామ్మోహన్ రెడ్డి, సాయి, తిమ్మరాజు, మాధవి, మారుతి, నారాయణమ్మలు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్న నాయకులు

- అడ్డుకోలేక పోతున్న అధికారులు
- నాయకులే ఇసుకాసురులు
- రాత్రి వేళల్లో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

విశాలాంధ్ర - నార్పల: శింగనమల మండలంలో అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. ఉచిత ఇసుక రవాణా చేపడతామని చెబుతున్నా నాయకులు వినకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాటలను నాయకులు పక్కన పెట్టి బేఖాతరు చేస్తూ అక్రమ ఇసుక నమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. శింగన మల మండలం జలాలపురం, జూలా కాలువ గ్రామాలలో ఏర్లు,వాగులు, వంకలు, ఎటుపడితే అటు పగలంతా ఇసుక డంపులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో నిద్ర లేకుండా ట్రాక్టర్లు,టిప్పర్లతో ఇసుకను అక్రమార్కులు తరలిసస్తూ, డబ్బులను రాశుల కుప్పలు పోసుకుంటూ కలిసే కొచ్చిన వాళ్ళకు కండలు విసురుతూ అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారని, ఇంత తతంగం జరుగుతున్నా, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారని, మొదట్లో హడావుడి చేసిన అధికారులు ఇప్పుడు మిన్నకుండి పోతున్నారని, ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా హైవే రోడ్లపై అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ, మాదే రాజ్యం అంతా మా ఇష్టం మమ్మల్ని ఎవరూ ఏమీ చేసుకోలేరు, అంటూ కొంతమంది పలుకుబడి కలిగిన నాయకులు, రాత్రి వేళల్లో యథేచ్ఛగా అక్రమ ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారని, అక్రమ ఇసుక రవాణా దారులను అరికట్టే నాథుడే లేకుండా పోయాడని ప్రజలు వాపోతు న్నారు. ఒక్కో టిప్పర్ ఇసుక దాదాపుగా రూ.9 వేఏల నుండి రూ.12 వేల వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటు న్నారని, నాయకుల అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇసుక వ్యాపారంకొనసాగిస్తు న్నారని ప్రజలు వాపోతు న్నారు. మొదట్లో పోలీసులు హడావిడి చేసి టిప్పర్లను ట్రాక్టర్లను స్టేషన్ కి తరలించి జరిమానాలు విధించారని, అయితే ఇప్పుడు అక్రమ ఇసుక రవాణా తరలుతున్నను అటువైపు చూడకుండా మిన్న కుండిపోవడం వెనుక అంతర్యమేమిటోనని ప్రజలకు గుసగుసలాడుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుకాసురులపై తగిన కఠిన చర్యలు తీసుకొని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తల్లి, చెల్లి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనుడు జగన్

విశాలాంధ్ర-పెనుకొండ: సొంత చెల్లిని, అమ్మను, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన వ్యక్తి జగన్ అని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఎద్దేవా చేశారు. పెనుకొండ టీడీపీ కార్యాలయంలో ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఇటీవల ఆస్తుల వివాదంలో షర్మిల కంటతడి పెట్టడం, తన అన్న జగన్ తన కోసం ఏం చేశాడని ప్రశ్నించడం,ఆస్తుల కోసం అమ్మను కోర్టుకు ఇర్చడంతో కుదేలుఅవుతున్న విజయమ్మ ఇలాంటి వ్యాఖ్యలపై షర్మిల భావోద్వేగానికి లోనైంది ఆమె బాధపడడంలో తప్పు లేదని అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయినప్పుడు జగనన్న వదిలిన బాణం అని షర్మిల పాదయాత్ర చేశారన్నారు. తల్లి జగన్ వస్తే పరిపాలన బాగుంటుందని చెప్పిన వ్యక్తిని కూడా మోసం చేశారని అన్నారు. అలాంటి చెల్లి, తల్లితో పాటు ఎంతోమంది మహిళలను మోసం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు. సొంత కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర మహిళలపైన అత్యాచారాలు, మహిళల పైన కేసులు పెట్టిన సంఘటన ఐదేళ్ల వైసిపి పాలనలో తెలిసిందేనని అన్నారు. ఏదేమైనా జగన్ ఒక మహిళా ద్రోహి అని అన్నారు. మంత్రితోపాటు మాజీ ఎంపీపీ చిన్న వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నాగ రెడ్డిపల్లి దగ్గర జరిగిన యాక్సిడెంట్ గురించి తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. మండల టీడీపీ నాయకులను తుమ్మల మనోహర్‌ను సంఘటన స్థలానికి పోయి క్షత గాత్రులను పరామర్శించి విషయాలన్నీ తెలుసుకొని, సహాయ సహకారాలు అవసరమైతే అందించవలసిందిగా ఆదేశించారు. తదనుగుణంగా మండల నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులు గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ముదిగుబ్బ సిఐ శ్యామ్ రావుతో ఘటన వివరాలు అడిగి తెలుసుకుని, ఈ సంఘటనలో గాయపడిన సీఐ హరుణ్ బాష, గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. ఈ ఘటనలో మృతి చెందిన నల్లమాడవాసి విష్ణు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు.

వలంటీర్ వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

విశాలాంధ్ర-గోరంట్ల: నియోజకవర్గంలోని గోరంట్ల ఎంఎంఎస్ కళ్యాణ మండపంలో గోరంట్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్ మేనల్లుడు గోరంట్ల పట్టణం 4వ వార్డుకి చెందిన వాలంటీర్ మైనుద్దీన్ వివాహ కార్య క్రమానికి హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజ, నాగే నాయక్, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,సమర సింహా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మునీర్‌తో పాటు గోరంట్ల మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్జెడీ డీఈఓకి అభినందనలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఆర్జెడి శ్యాంబుల్, డిఇఓ క్రిష్టప్పను, శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ కార్యవర్గం కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టినందున ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవాధ్యక్షులు భూతన్న, కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శులు వలి, శివశంకర్, నరేష్ కుమార్, లక్ష్మీనారాయణ, రమేష్ బాబు, రామకృష్ణ, లక్ష్మయ్య, లతాదేవి, తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న న్యాయవాదులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ బార్ హాల్ నందు వైయస్సార్సీపి రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు ఆధ్వర్యంలో ఇటీవల అనంతపురం నందు ఈనెల 24వ తేదీన జూనియర్ న్యాయవాది రుక్సానా బలవన్మరణము చెందిన విషయము అందరికీ తెలిసిన విషయమే ఆమె అనంతపురం కోర్టు నందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసేవారు. ఇంట్లో ఉరివేసుకొనిఆత్మ హత్య చేసుకున్నారు. ఆమె కుటుంబం సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెందిన లాలూశాబ్ దిల్షాద్లకు పెద్దమ్మాయి రుక్సానా లా పూర్తి చేసి ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె నిరుపేద కుటుంబం నుంచి వచ్చి న్యాయవాదిగా వున్న ఆమెకు లాయర్ ప్రాక్టీస్ నందు ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందుల వలన ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చు అని అను మానాలు వ్యక్తం అవుతున్న సందర్భంగా ఆమె కుటుంబానికి వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ సభ్యులు సహాయం చేయవలసిన బాధ్యతతో ఆమె తల్లిదండ్రులకు కోర్టు ప్రాంగణము నందు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు ప్రాక్టీసు మొదలు పెట్టిన వెంటనే ఆదాయం వుండదని, వారు వృత్తిలో స్థిర పడే వరకు గత ప్రభుత్వం లా నేస్తం పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని 5 వేల ఇచ్చేవారు 3 సం. ఇచ్చేవారని, ఒక సం. ఆమె లా నేస్తం తీసుకుంది, ప్రభుత్వం మారడం వల్ల ప్రస్తుతం నిలిచి పోయింది, దాన్ని ఇప్పుడు కొనసాగిం చడమే కాక 10వేల రూపాయలు 5 సం. కాలం పాటు జూనియర్ న్యాయ వాదులకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ ప్రభుత్వము ఆదుకో వాలని కోరారు,గత ప్రభుత్వం లో జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వ అందించే లా నేస్తం ద్వారా ఆర్థిక సహాయం ఇప్పుటీ ప్రభుత్వం ఆపడం ద్వారా జూనియర్ న్యాయవాదులు ఇబ్బందులు పడుతు న్నారని ప్రభుత్వము వెంటనే లా నేస్తం పునరుద్ధరించాలని అని తెలియ జేశారు. న్యాయ వాదులు శివశర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, చల్లా చంద్ర శేఖర్, బాలాజీ, హరీష్, నాగిరెడ్డి, జావేద్, విక్రాంత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో డ్రిప్పులు అందజేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ: జిల్లా ఉద్యానవన శాఖ కార్యాలయం నందు మంగళవారం ఉద్యానవన శాఖలో పనిచేస్తున్న సూక్ష్మ నీటి పారుదల శాఖలో పనిచేస్తున్న వివిధ ఎంఐ కంపెనీల డీసీఓలకు, కంపెనీ డీలర్లకు మంగళవారం డ్రిప్ ఇరిగేషన్ పైన శిక్షణ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా పీడీ సుదర్శన్ ఆధ్వర్యంలో మరియు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, నెటాఫిమ్ ఎంఐ కంపెనీ అగ్రానమిస్ట్ రమణారెడ్డి అధ్యక్షతన టెక్నికల్గా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా అప్లికేషన్ ప్రాసెసింగ్, సర్వే బి.వో .క్యు. ప్రిపేర్ చేయడం రైతుకు అనుగుణంగా డిజైన్ వేయడం సకాలంలో ట్రెంచ్ మార్కింగ్ ఇవ్వడం ట్రెంచ్ కటింగ్ అయిన వెంటనే మెటీరియల్ సప్లై చేయడం డ్రిప్పు ఇన్స్టాలేషన్ చేయించడం వెంటనే సీసీ కొట్టడం పీడీ అప్రూవల్ అయిన తరువాత కంపెనీ వారిగా టాగింగ్ అయిన తర్వాత ఫైనల్ ఇన్స్పెక్షన్ చేయడం తదితర కార్యక్రమాలు సకాలంలో ఏ విధంగా చేయాలనే విషయంలో పీడి, డిస్ట్రిక్ హార్టికల్చర్ ఆఫీసర్, నెటాఫీం డ్రిప్ కంపెనీ ఆగ్రానమిస్ట్, రమణారెడ్డి డ్రిప్ ఇరిగేషన్‌లో దశలవారీగా చేయవలసిన పనుల గురించి టెక్నికల్‌గా వివరించడం చేశామని సూక్ష్మ నీటిపారుదల జిల్లా అధికారి సుదర్శన్ తెలిపారు.

డాక్టర్ అంబేద్కర్ యువక సంఘం ఆధ్వర్యంలో ప్రమాద బీమా

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండలం ఉదుగురు గ్రామంలో ఆర్డిటి కార్యాలయం నందు డాక్టర్ అంబేద్కర్ యువక సంఘం ఆధ్వర్యంలో తపాలా కార్యాలయం అధికారులచే ప్రమాద బీమాలు చేయడం జరిగింది. 18 నుండి 65 ఏళ్ల వయస్సు గల వారికి మాత్రమే రూ.549 కడితే అంటే రోజుకి 1.50 పైసలు మాత్రమే కట్టవలసి ఉంటుంది. ఈ బీమా పథకానికి 10లక్షల ప్రమాద బీమా వస్తుందిఅని, 749రూపాయలు కడితే అంటే రోజుకి 2 రూపాయలు ప్రకారం కడితే 15 లక్షలు ప్రమాద బీమా వస్తుందని తెలుపగా, సంఘంలో ఉన్నా సభ్యులు మరియు గ్రామ యువకులు అందరూ బీమా చేపించుకోవడం జరిగింది. ప్రమాద బీమా చేయడానికి హాలుకూరు బిఓబిపిఎం మధుసుధన్, గుడిబండ మండలం హీరేతుర్పి బిఓబిపిఎం హరిత, వలస బిఓ బిపిఎం నాగేంద్రలు ప్రమాద బీమాలు చేయడం జరిగింది. అంబేద్కర్ యువక సంఘం ప్రెసిడెంట్ దేవరాజు,వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ వర్మ,సెక్రటరీ లోకేష్ జాయింట్ సెక్రటరీ నాగరాజులు అందరికి అవగాహన కల్పించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడి రామకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ ఆఫీసర్ రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేనేత కార్మికులకు చేనేత జౌళి శాఖ ద్వారా అమలు అయ్యే వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటు వలన సభ్యులకు చేనేత ముడి సరుకుపై ఐదు శాతం జీఎస్టీ రాయితీ ఉంటుందని, ట్రిప్టు పండు, నోరు యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఆర్ఎంఎస్ఎస్ పథకం ద్వారా 15 శాతము యార్న్ సబ్సిడీ, తదితర ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. చేనేత కార్మికులకు ముద్రా రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముద్రా రుణాలపై 20 శాతం సబ్సిడీ కూడా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఓంకార ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో రమణారెడ్డి ఏడిఈఓలు సీనా నాయక్, రాజేశ్వరి, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్స్ దినోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం: అక్టోబర్ 29వ తేదీని ప్రతి సంవత్సరం పక్షవాత దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో ఈ జబ్బును గురించి అవగాహన కలిగించటం. ఈ సంవత్సరం థీమ్ స్ట్రోక్ డే థీమ్ గ్రేటర్ థాన్ స్ట్రోక్ ఆక్టివ్ ఛాలెంజ్ నినాదంతో ఈ సంవత్సరం అవగాహన కార్యక్రమాలు చేవడుతున్నట్లు డా. జాషువా కాలెబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోవడం వలన ప్రతి నిమిషం 1.9 మిలియన్ల నరాలు మెదడులో చనిపోతూ ఉంటాయి అన్నారు. దీని వలన రోగి అవయవాలు అచేతనం కావడం జరుగుతుందన్నారు. పక్షవాతం వచ్చిన వెంటనే పక్షవాతంకు వైద్యం అందించడానికి కావాల్సిన అన్ని సదుపాయాలు కలిగిన వైద్యశాల చేరుకోవడం అత్యంత ప్రాముఖ్యమైన విషయమన్నారు. ఇలా చేయడం ద్వారామొదటి 4.5 గంటలలో ప్రాముఖ్యమైన సమయం వృథా కాకుండా వెంటనే చికిత్స చేయవచ్చు అన్నారు. ఈ ప్రపంచ పక్షవాత దినత్సవం రోజు విద్యావంతులైన ప్రజులు ఈ జబ్బు గురించి, నూతన వైద్య విదానాలైన థ్రాంబోలైసిస్, థ్రాంబెక్టమి వంటివాటి గురించి అవగాహన కలిగి ఉండాలని,అనాగరికమైన నాటు వైద్యం ద్వారా ఆరోగ్యం పాడుచేసుకోకుండా సరియైన మార్గంలో నడిపించడం విద్యావంతులైన వారందరి కర్తవ్యమని కోరారు.

భారీ ఎత్తున మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర -రాయదుర్గం : అధికార పార్టీ అండదండలతోనే సోమల్లాపురం రైల్వే స్టేషన్ సమీపంలో భారీ ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతున్నారంటూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఆగడం లేదన్నారు. మైనింగ్ మాఫియా, రైతులు, గ్రామస్తులు మైనింగ్ మాఫియా నుంచి ఎంతో మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రకృతి సంపాదన దోచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులకైతే వారి భూమిలోకి వెళ్లడానికి రహదారి కూడా వదలకుండా అక్రమ మైనింగ్ వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు నిమ్మకు నీరు ఎక్కినట్టు వ్యవహరిస్తున్నారు. జాతీయ రహదారి పక్కన వందలాది టిప్పర్లతో భారీ యంత్రాలతో జరుగుతున్న మైనింగ్ పెద్ద ఎత్తున, పత్రికలు ప్రచురించిన, అధికార పార్టీ నాయకులకు, భయం లేకుండా యధావిధిగా ఈ అక్రమ మైనింగ్ ను కొనసాగిస్తూ ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, వెంటనే చర్యలు చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్రమ మైనింగ్ పైన, ఉద్యమాన్ని కొనసాగిస్తూ న్యాయ పోరాటానికి కూడా సిద్ధమవుతాం తెలిపారు.

పోలీస్ వెనుక ఉన్న కష్టాలేంటో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతి ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.రత్న ప్రారంభించారు. ఓపెన్ హౌస్‌లోని ఆయుధాల గురించి విద్యార్థులకు జిల్లా ఎస్పీ స్వయంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ పనితీరు గురించి, పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాల గురించి కళాశాల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరులైన పోలీస్ త్యాగాలను మనమందరం గుర్తుంచుకోవాలన్నారు. ప్రదర్శన కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీకి షిఫాన్ డాగ్స్ గౌరవ వందనం చేసి పూల బొకేలు అందజేశారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు: ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా డాగ్ స్క్వాడ్ ప్రదర్శించిన దృశ్యాలు అక్కడికి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులును ఆకట్టుకున్నాయి. హత్యలు, ఆత్మహత్యలు వంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితుల ఆనవాళ్లను ఏ విధంగా పసిగడతాయో వంటి దృశ్యాలను వాటి శిక్షకులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ముఖ్యంగా తారా, డైన డాగ్స్ ఐరన్ రింగ్ లో జంపింగ్ చేస్తూ వెళ్లిన దృశ్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

వీఐపీల భద్రతపై నాటిక రూపంలో ప్రదర్శన: వీఐపీలకు ఇచ్చే భద్రతలో పోలీసులు విధులలో భాగంగా అనుకోని సంఘటన జరిగినప్పుడు వీఐపీలను రక్షించే సమయంలో పోలీసులు ప్రాణ త్యాగం చేసి అమరులైన దృశ్యాలను ఏఆర్ ఆర్ ఐ మహేష్ తన సిబ్బంది చేత చేయించిన నాటిక ప్రదర్శన చూపరులను ఆకట్టుతుంది. మాబ్ ఆపరేషన్..సమాజంలో అల్లర్లు, గొడవలు చెలరేగినప్పుడు వాటిని సద్దుమణిగించే తరుణంలో పోలీసులు ఎటువంటి చర్యలు చేపడతారు, అందులో గుంపులను చెదరగొట్టడానికి వారిపై ప్రయోగించే టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాటి చార్జ్ చేయడం, అప్పటికి అల్లర్లు కంట్రోల్ కాకపోతే ఫైరింగ్ చేయడానికి ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఫైరింగ్ చేయడం వంటి విషయాలను ప్రదర్శన రూపంలో పోలీస్ సిబ్బంది చక్కగా చూపారు. కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఎలా మోసపోతారు అన్న విషయాలపై సైబర్ క్రైమ్ సీఐ తిమ్మారెడ్డి స్క్రీన్ పై ప్రదర్శన రూపంలో విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,ఏ ఆర్ డిఎస్పీ జెడ్ విజయ్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ ఐలు, వలి, మహేష్, రవికుమార్, సిఐలు తిమ్మారెడ్డి, సునీత ,సురేష్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రదీప్ సింగ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ సిండికేట్..

- ఒక్కో బెల్ట్ షాపుకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల గుడ్‌విల్
- ఎక్కడికక్కడ చర్చలు, ఒప్పందాలు ప్రజా ప్రతినిధులపై వత్తిళ్లు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: గ్రామ సీమలలో బెల్ట్ దుకాణాల ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతోంది. బెల్ట్ దుకాణాలు దక్కించుకునేందుకు గ్రామ స్థాయి కూటమి నేతలు ఆయా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులపై తీవ్రంగా వత్తిడి తెస్తున్నారు. ఎలాగైనా బెల్ట్ దుకాణాలు దక్కించుకునేందుకు భారీగా గుడ్‌విల్ ఇచ్చేందుకు పోటీ పడుతున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చిన ఐదు నెలల తర్వాత కొత్త మద్యం విధానం ప్రారంభమైంది. ఈ క్రమంలో అక్టోబర్ 16 నుంచి అనంతపురం జిల్లా పరిధిలో కొత్తగా మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఇందులో అనంతపురం జిల్లాలో 138 దుకాణాలు ప్రారంభమయ్యాయి. వీటిలో అధిక శాతం మద్యం దుకాణాలు కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అనుచరులే దక్కించుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మండల, గ్రామ స్థాయి నాయకులు గ్రామాలలో బెల్ట్ షాపుల ఏర్పాటుకు చురుగ్గా పావులు కదుపుతున్నారు. మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు తమ మద్యం అమ్మకాలు పెంచుకునేందుకు గ్రామ నాయకులతో చేతులు కలుపుతున్నారు. ఇందుకోసం ప్రజా ప్రతినిధులు కూడా వారి వారి నియోజకవర్గాల పరిధిలోని మద్యం దుకాణాల వ్యాపారులు అందరికీ ఒక్క చోటకు చేర్చి సిండికేట్‌గా ఏర్పాటు చేసే పనిలో పడ్డారు. గ్రామాలకు నిరంతరం మద్యం సరఫరా చేసేందుకు, అధిక లాభాలు గడించేందుకు, పనిలోపనిగా బెల్ట్ షాపు కావాలని అడుగుతున్న వారి నుంచి రూ.50 వేల నుంచి రూ.5 లక్షలు గుడ్ విల్ ఇచ్చేలా ఒప్పందాలు కుదురుస్తున్నారు. అదే సమయంలో మద్యం విక్రయాలు చేసినందుకు బెల్ట్ దుకాణాల నిర్వాహకులకు లాభంలో పర్సెంటేజీ చొప్పున వాటా ఇచ్చేందుకు అంగీకరిస్తున్నారు. ఎంఆర్‌పి ధరలను మించి మద్యం అమ్మితేనే లాభాలు వస్తాయనేది బహిరంగ రహస్యం. అందుకు బెల్ట్ దుకాణాలు వేదిక కానున్నాయి.

నిబంధనలు గాలికి: అనంత జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బెల్ట్ దుకాణాలు నిర్వాహకులతో ఒప్పందాలు మొదలవుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో వేలల్లో బేరాలు ప్రారంభమవుతుండగా మరికొన్ని చోట్ల లక్షల్లో బేరాలు ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది. విచిత్రంగా కొన్ని మండలాల్లో అయితే తెలుగుదేశం నాయకులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు చేతులు కలిపి బెల్ట్ దుకాణాలు ఏర్పాటు కోసం రంగం సిద్ధం చేసుకుంటుడడం ప్రజలను విస్మయ పరుస్తోంది. ఇదే సందర్భంలో బెల్ట్ దుకాణాల ఏర్పాటు కోసం జరుగుతున్న ఒప్పందాలు ఒక్కో చోట ఒక్కో తరహాలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా మండల కేంద్రాలు, పల్లెల్లో ఏర్పాటైన మద్యం దుకాణాల వారు మాత్రమే గ్రామాలలోని బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయాలని, పట్టణ ప్రాంతం మద్యం వ్యాపారులు చేయకూడదని షరతు విధిస్తున్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో బెల్ట్ దుకాణాల ఏర్పాటైనట్లు సమాచారం. కొన్ని చోట్ల బెల్ట్ దుకాణాల నిర్వాహకులు తెలివిగా మహిళలతో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ విధంగా మద్యం అమ్మకాలకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు గాలికి వదిలేసి అతిక్రమిస్తున్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.